# ఆదికాండము 30 వ అధ్యాయము

## యాకోబు తదుపరి సంతానము

రాహేలు తాను యాకోబునకు పిల్లలు కనకపోవుట చూచి తన అక్కయందు అసూయపడి యాకోబుతో-నాకు గర్భఫలము
నిమ్ము; లేనియెడల నేను చచ్చెదనెను. 2 యాకోబు కోపము రాహేలు మీద రగులుకొనగా అతడు- నేను నీకు గర్భఫలమును ఇయ్యక
పోయిన దేవునికి ప్రతిగా నున్నానా అనెను. 3 అందుకామె- నా దాసియైన బిల్హా ఉన్నది గదా; ఆమెతో పొమ్ము; ఆమె నా కొరకు
పిల్లలను కనును; ఆలాగున ఆమె వలన నాకును పిల్లలు కలుగుదురని చెప్పి 4 తన దాసియైన బిల్హాను అతనికి భార్యగా ఇచ్చెను.
యాకోబు ఆమెతో పోగా 5 బిల్హా గర్భవతియై యాకోబునకు కుమారుని కనెను. 6 అప్పుడు రాహేలు-దేవుడు నాకు తీర్పు తీర్చెను;
ఆయన నా మొరను విని నాకు కుమారుని దయచేసెననుకొని అతనికి దాను అని పేరు పెట్టెను. 7 రాహేలు దాసియైన బిల్హా తిరిగి
గర్భవతియై యాకోబుకు రెండవ కుమారుని కనెను. 8 అప్పుడు రాహేలు-దేవుని కృప విషయమై నా అక్కతో పోరాడి గెలిచితిననుకొని
అతనికి నఫ్తాలి అను పేరు పెట్టెను. 9 లేయా తనకు కానుపు ఉడుగుట చూచి తన దాసియైన జిల్పాను తీసికొని యాకోబునకు ఆమెను
భార్యగా ఇచ్చెను. 10 లేయా దాసియైన జిల్పా యాకోబునకు కుమారుని కనగా 11 లేయా-ఇది అదృష్టమేగదా అనుకొని అతనికి గాదు
అను పేరు పెట్టెను. 12 లేయా దాసియైన జిల్పా యాకోబునకు రెండవ కుమారుని కనగా 13 లేయా నేను భాగ్యవంతురాలను -
స్త్రీలు నన్ను భాగ్యవతి అందురు గదా అని అతనికి ఆషేరు అను పేరు పెట్టెను. 14 గోధుమల కోతకాలములో రూబేను వెళ్ల
పొలములో పుత్రదాతవృక్షపు పండ్లు చూచి తన తల్లియైన లేయాకు తెచ్చి యిచ్చెను. అప్పుడు రాహేలు - నీకుమారుని పుత్రదాతవృక్షపు
పండ్లలో కొన్ని నాకు దయచేయుమని లేయాతో అనగా 15 ఆమె -నా భర్తను తీసికొంటివే అది చాలదా? ఇప్పుడు నా కుమారుని
పుత్రదాతవృక్షపు పండ్లను తీసుకొందువా అని చెప్పెను. అందుకు రాహేలు -కాబట్టి నీ కుమారుని పుత్రదాతవృక్షపు పండ్ల నిమిత్తము
అతడు ఆ రాత్రి నీతో శయనించును అని చెప్పెను. 16 సాయంకాలమందు యాకోబు పొలము నుండి వచ్చు నప్పుడు లేయా అతనిని
యెదుర్కొన బోయి-నీవు నాయొద్దకు రావలెను. నా కుమారుని పుత్రదాతవృక్షపు పండ్లతో నిన్ను కొంటిననిచెప్పెను.కాబట్టి అతడు
ఆ రాత్రి ఆమెతో శయనించెను. 17 దేవుడు లేయా మనవి వినెను గనుక ఆమె గర్భవతియై యాకోబునకు అయిదవ కుమారుని కనెను.
18 లేయా-నేను నా పెనిమిటికి నా దాసి నిచ్చినందున దేవుడు నాకు ప్రతిఫలము దయచేసెననుకొని అతనికి ఇశ్శాఖారు అను పేరు
పెట్టెను. 19 లేయా మరల గర్భవతియై యాకోబునకు ఆరవ కుమారుని కనెను. 20 అప్పుడు లేయా- దేవుడు మంచి బహుమతి నాకు
దయచేసెను; నా పెనిమిటికి ఆరుగురు కుమారులను కనియున్నాను గనుక అతడికను నాతో కాపురము చేయుననుకొని అతనికిని
జెబూలూను అను పేరు పెట్టెను. 21 ఆ తరువాత ఆమె కుమార్తెను కని ఆమెకు దీనా అను పేరు పెట్టెను

**Chapter 30 :*A further account of Jacob's family. Rachel beareth Joseph.*** 30:1 And when Rachel saw
that she bare Jacob no children, Rachel envied her sister; and said unto Jacob, Give me children, or else I die. 30:2 And Jacob's
anger was kindled against Rachel: and he said, *Am* I in God's stead, who hath withheld from thee the fruit of the womb? 30:3
And she said, Behold my maid Bilhah, go in unto her; and she shall bear upon my knees that I may also have children by her.
30:4 And she gave him Bilhah her handmaid to wife: and Jacob went in unto her. 30:5 And Bilhah conceived, and bare Jacob a
son. 30:6 And Rachel said, God hath judged me, and hath also heard my voice, and hath given me a son: therefore called she his
name Dan. 30:7 And Bilhah Rachel's maid conceived again, and bare Jacob a second son. 30:8 And Rachel said, With great
wrestlings have I wrestled with my sister, and I have prevailed: and she called his name Naphtali. 30:9 When Leah saw that she
had left bearing, she took Zilpah her maid, and gave her Jacob to wife. 30:10 And Zilpah Leah's maid bare Jacob a son. 30:11
And Leah said, A troop cometh: and she called his name Gad. 30:12 And Zilpah Leah's maid bare Jacob a second son. 30:13 And
Leah said, Happy am I, for the daughters will call me blessed: and she called his name Asher. 30:14 And Reuben went in the
days of wheat harvest, and found mandrakes in the field, and brought them unto his mother Leah. Then Rachel said to Leah,
Give me, I pray thee, of thy son's mandrakes. 30:15 And she said unto her, *Is it* a small matter that thou hast taken my
husband? and wouldest thou take away my son's mandrakes also? And Rachel said, Therefore he shall lie with thee to night for
thy son's mandrakes. 30:16 And Jacob came out of the field in the evening, and Leah went out to meet him, and said, Thou
must come in unto me; for surely I have hired thee with my son's mandrakes. And he lay with her that night. 30:17 And God
hearkened unto Leah, and she conceived, and bare Jacob the fifth son. 30:18 And Leah said, God hath given me my hire,
because I have given my maiden to my husband: and she called his name Issachar. 30:19 And Leah conceived again, and bare
Jacob the sixth son. 30:20 And Leah said, God hath endued me *with* a good dowry; now will my husband dwell with me,
because I have born him six sons: and she called his name Zebulun. 30:21 And afterwards she bare a daughter, and called her
name Dinah.

## యేసేపు జననము -తరువాత క్రొత్త ఒప్పందము

22 దేవుడు రాహేలు జ్ఞాపకము చేసికొని ఆమె మనవి విని ఆమె గర్భము తెరిచెను. 23 అప్పుడామె గర్భవతియై కుమారుని
కని- దేవుడు నా నింద తొలగించెననుకొనెను. 24 మరియు ఆమె- యెహోవా మరియొక కుమారుని నాకు దయచేయునుగాక అనుకొని
అతనికి యోసేపు అను పేరు పెట్టెను. 25 రాహేలు యోసేపును కనిన తరువాత యాకోబు లాబానుతో -నన్ను పంపివేయుము;
నా చోటికిని నా దేశమునకును వెళ్లెదను. 26 నా భార్యలను నా పిల్లలను నా కప్పగించుము; అప్పుడు నేను వెళ్లెదను; వారికోసరము
నీకు కొలువు చేసితిని; నేను నీకు కొలువుచేసిన విధమును నీవెరుగుదువుగదా అని చెప్పెను. 27 అందుకు లాబాను అతనితో -నీ
కటాక్షము నా మీదనున్న యెడల నా మాట వినుము; నిన్నుబట్టి యెహోవా నన్ను ఆశీర్వదించెనని శకునము చూచి తెలిసికొంటినని
చెప్పెను. 28మరియుఅతడు-నీజీతమింతయని నాతో స్పష్టముగా చెప్పుము అది యిచ్చెద ననెను. 29 అందుకు యాకోబు అతని చూచి-
నేను నీకెట్లు కొలువు చేసితినో నీ మందలు నాయొద్ద ఎట్లుండెనో అది నీకు తెలియును;30 నేను రాకమునుపు నీకుండినది కొంచెమే;
అయితే అది బహుగా అభివృద్ధి పొందెను; నేను పాదము పెట్టిన చోటెల్ల యెహోవా నిన్ను ఆశీర్వదించెను; నేను నా యింటివారికొరకు
ఎప్పుడు సంపాద్యము చేసికొందుననెను. 31 అప్పుడతడు-నేను నీకేమి ఇయ్యవలెనని యడిగి నందుకు యాకోబు- నీవు నాకేమియు
ఇయ్యవద్దు; నీవు నాకొరకు ఈవిధముగా చేసిన యెడల నేను తిరిగి నీ మందను మేపి కాచెదను. 32 నేడు నేను నీ మంద అంతటిలో
నడచి చూచి పొడలైనను మచ్చలైనను గల ప్రతిగొఱ్ఱెను, గొఱ్ఱెపిల్లలో నల్లని ప్రతిదానిని, మేకలలో మచ్చలైనను పొడలైనను గల వాటిని
వేరుపరచెదను; అట్టివి నాకు జీతమగును. 33 ఇకమీదట నాకు రావలసిన జీతమును గూర్చి నీవు చూడవచ్చినపుడు నా న్యాయ
ప్రవర్తనయే నాకు సాక్ష్యమగును; మేకలలో పొడలైనను మచ్చలైనను లేనివన్నియు, గొఱ్ఱెపిల్లలలో నలుపు లేనివన్నియు నా యొద్దనున్న
యెడల నేను దొంగిలితినని చెప్పవచ్చుననెను. 34 అందుకు లాబాను-మంచిది, నీ మాటచొప్పుననే కానిమ్మనెను. 35 ఆ దినమున
లాబాను చారయైనను మచ్చయైనను గల మేకపోతులను, పొడలైనను మచ్చలైనను గల పెంటిమేకలన్నిటిని కొంచెము తెలుపు గల ప్రతి
దానిని గొఱ్ఱెపిల్లలో నల్లవాటి నన్నిటిని వేరుచేసి తన కుమారుల చేతి కప్పగించి 36 తనకును యాకోబునకును మధ్య మూడు
దినముల ప్రయాణమంత దూరము పెట్టెను; లాబానుయొక్క మిగిలిన మందను యాకోబు మేపుచుండెను. 37 యాకోబు చినారు
జంగిసాలు అను చెట్లచువ్వలను తీసికొని ఆ చువ్వలలో తెల్లచారలు కనబడునట్లు అక్కడక్కడ వాటి తొక్కలు ఒలిచి 38 మందలు నీళ్లు
త్రాగవచ్చినప్పుడు అవి చూలు కట్టుటకు అతడు తాను ఒలిచిన చువ్వలను మందలు త్రాగుటకు వచ్చు కాలువలలోను నీళ్లగాళ్లలోను
వాటియెదుట పెట్టగా 39 మందలు ఆ చువ్వల యెదుట చూలు కట్టి చారలైనను పొడలైనను మచ్చలైనను గల పిల్లలను ఈనెను.
40 యాకోబు ఆ గొఱ్ఱెపిల్లలను వేరుచేసి, చారలుగల వాటి తట్టును లాబాను మందలలో నల్లని వాటి తట్టును మందల ముఖములు
త్రిప్పి తన మందలను లాబాను మందలతో నుంచకవాటిని వేరుగా ఉంచెను. 41 మందలో బలమైనవి చూలు కట్టినప్పుడెల్లను అవి
ఆ చువ్వల యెదుట చూలు కట్టు నట్లు యాకోబు మంద కన్నుల యెదుట కాలువలలో ఆ చువ్వలు పెట్టెను. 42 మంద బలహీనమై
నప్పుడు పెట్టలేదు. అట్లు బలహీనమైనవి లాబాను బలమైనవి యాకోబునకును వచ్చెను. 43 ఆ ప్రకారము ఆ మనుష్యుడు అత్యధికముగా
అభివృద్ధిపొంది విస్తారమైన మందలు దాసీలు దాసులు ఒంటెలు గాడిదలు గలవాడాయెను.

***Jacob's new agreement with Laban to serve him for cattle.*** 30:22 And God remembered Rachel, and God hearkened to her, and opened her womb. 30:23 And she conceived, and bare a son; and said, God hath taken away my reproach: 30:24 And she called his name Joseph; and said, The LORD shall add to me another son. 30:25 And it came to pass, when Rachel had born Joseph, that Jacob said unto Laban, Send me away, that I may go unto mine own place, and to my country. 30:26 Give *me* my wives and my children, for whom I have served thee, and let me go: for thou knowest my service which I have done thee. 30:27 And Laban said unto him, I pray thee, if I have found favour in thine eyes, *tarry: for* I have learned by experience that the LORD hath blessed me for thy sake. 30:28 And he said, Appoint me thy wages, and I will give *it.* 30:29 And he said unto him, Thou knowest how I have served thee, and how thy cattle was with me. 30:30 For *it was* little which thou hadst before I *came,* and it is *now* increased unto a multitude; and the LORD hath blessed thee since my coming: and now when shall I provide for mine own house also? 30:31 And he said, What shall I give thee? And Jacob said, Thou shalt not give me any thing: if thou wilt do this thing for me, I will again feed *and* keep thy flock: 30:32 I will pass through all thy flock to day, removing from thence all the speckled and spotted cattle, and all the brown cattle among the sheep, and the spotted and speckled among the goats: and *of such* shall be my hire. 30:33 So shall my righteousness answer for me in time to come, when it shall come for my hire before thy face: every one that *is* not speckled and spotted among the goats, and brown among the sheep, that shall be counted stolen with me. 30:34 And Laban said, Behold, I would it might be according to thy word. 30:35 And he removed that day the he goats that were ringstraked and spotted, and all the she goats that were speckled and spotted, *and* every one that had *some* white in it, and all the brown among the sheep, and gave *them* into the hand of his sons. 30:36 And he set three days journey betwixt himself and Jacob: and Jacob fed the rest of Laban's flocks. 30:37 And Jacob took him rods of green poplar, and of the hazel and chesnut tree; and pilled white strakes in them, and made the white appear which *was* in the rods. 30:38 And he

set the rods which he had pilled before the flocks in the gutters in the watering troughs when the flocks came to drink, that they should conceive when they came to drink. 30:39 And the flocks conceived before the rods, and brought forth cattle ringstraked, speckled, and spotted. 30:40 And Jacob did separate the lambs, and set the faces of the flocks toward the ringstraked, and all the brown in the flock of Laban; and he put his own flocks by themselves, and put them not unto Laban's cattle. 30:41 And it came to pass, whensoever the stronger cattle did conceive, that Jacob laid the rods before the eyes of the cattle in the gutters, that they might conceive among the rods. 30:42 But when the cattle were feeble, he put *them* not in: so the feebler were Laban's, and the stronger Jacob's. 30:43 And the man increased exceedingly, and had much cattle, and maidservants, and menservants, and camels, and asses.